## మినీ కథలు:

# లౌక్యం



మునాఫ్

ఇద్దరు మనుషులు చేతుల్లో కర్రలు తీసుకొని పదిపన్నెండు పశువుల్ని తోలుకుంటూ వస్తున్నారు ఓ పన్నెండేండ్ల పిల్ల ఏడుస్తూ వాళ్ళని బ్రతిమాలుతూ ఆ పశువుల వెంటే వస్తున్నది.

రేడియోలో చిత్రసీమ కార్యక్రమంలో పాటలు వస్తున్నాయి. నేను భోంచేసి వరండాలో పడక్కుర్చీలో సిగరెట్టు దమ్ము లాగుతూ అలవోకగా ఆ సీనుని చూస్తున్నాను

"అయ్యా! అయ్యా! మీకు పుణ్యముంటుందయ్యా! పశువుల్ని బందెల దొడ్డికి తోలకండయ్యా! మా అయ్య నన్ను చంపేస్తాడు ఈ ఒక్కసారికి పోనివ్వండయ్యా" అంటూ ఆ పిల్ల కాళ్ళావేళ్ళబడి వేడుకుంటున్నది

ఆ పిల్ల మాటలకు ఆ ఇద్దరిలో ఎవరూ కరగలేదు

ఇంతలో....

అరవై యేళ్ళ ఓ ముసలావిడ అక్కడికి వచ్చింది ఆమె కావలివాళ్ళను దాటి పశువుల మందను తప్పుకుంటూ ఆ పిల్లను సమీపించింది. అకస్మాత్తుగా ఆ పిల్లని ముసలావిడ ఆ చెంపా, ఈ చెంపా వాయించింది

లబోదిబో మంది ఆ పిల్ల.

కావలివాళ్ళు అలాగే చూస్తూ నుంచుండిపోయారు.

"దొంగముండా మళ్ళీ ఏడుస్తావేం? నీకెన్నిసార్లు చెప్పాలి. పశువుల్ని మేపడానికి తోలుకెళ్ళే కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకొని వుండమని. పశువుల్ని వాటి మానాన వదలి, నువ్విష్టమొచ్చినట్లు చెట్లూ చేమలెక్కి ఆడుకుంటావా? అంటూ గదమాయించింది

పాపం ఆ పిల్ల బిక్కచచ్చిపోయింది. కళ్ళు తుడుచుకుంటూ "లేదత్తా! నేను ఆడుకోలేదు నీళ్ళు తాగుదామని ఇటా చెరువు కెళ్ళానో లేదో అవి చేలో పడ్డాయి అక్కడికి తొందరగానే పరుగెత్తుకొచ్చాను." అంది వెక్కుతూ.

"మళ్ళీ నోరెత్తుతావా భడవా! నా తమ్ముని కడుపున చెడబుట్టావే! నీ పశువులు పొలాల్లో మేయకపోతే. ఇదిగో ఈ పెద మనుషులు ఎందుకు వాటిని బందెకు తోలుకొస్తారు? మళ్ళీ వాళ్ళనే బుకాయిస్తావా?". అంటూ మళ్ళీ రెండు దెబ్బలు వేసింది.

ఆ పిల్ల దెబ్బలు తప్పించుకోడానికి అటూ ఇటూ పరుగెత్తసాగింది

కావలివాళ్ళు ఏం చేయాలో తెలియక దేష్టలుడిగి నుంచుండిపోయారు.

వెంటనే ముసలావిడ తన స్వరాన్ని కోమలంగా మార్చి. రెండు చేతులుజోడించి "బాబూ. మీరు మంచివాళ్ళు కాబట్టి సరిపోయింది లేకపో - ఈ రోజు ఈ పశువుల్ని బందెకు తోలివుంటే మాగతి ఏమయ్యేది? ముప్పయి నలభై అచ్చుకోవాల్సివచ్చేది. ఇదిగో. ఈ ముదనష్టపు ముండ చేసినపనికి దాని అబ్బ దాని ఒళ్ళు చీరేసేవాడు" అంటూ పశువుల్ని వెనక్కి మళ్ళించింది.

"ఇంకేమిటే పాడు మొహందానా! అలా దెయ్యంలా చూస్తూ నుంచుంటావేం? పశువుల్ని తోలుకొనిపో. ఆమారాజులు కాబట్టి వదిలేశారు. లేకపోతే ఈ రోజు నీకు మూడేది. పో, పో మళ్ళీ ఈ సారి ఇట్లా చేశావా. నీ తోలు వలిచేస్తాను ఏమనుకుంటున్నావో" అంటూ హూంకరించింది.

ఒకవైపు పిల్లదాన్ని దండిస్తూ, ఇంకో ప్రక్క పశువుల్ని ఇంటిదిశ మళ్ళించింది. ఆ పిల్ల బ్రతుకు జీవుడా అంటూ గబగబ పశువుల్ని తోలుకెళ్ళింది.

కావలి వాళ్లుపశువులవైపు నిస్సహాయంగా చూస్తూ నుంచుండిపోయారు. ★

---

ఓ నాడు—

అనుకోకుండా ఆ నగరానికి ఓ సర్కస్ కంపెనీ వచ్చింది.

ఆ కంపెనీలో ఏవో ఉద్యోగాలు ఖాళీగా వున్నాయని ఎవరో చెప్పగా విని. ఎందు

# ఉద్యోగం కథ



జయంపు కృష్ణ

అత్యధికంగా
అమ్ముడు
పోతున్న
మాసపత్రిక
మీరు చదివారా?

కై నా మంచిదని దరఖాస్తు పెట్టాడు. దేవుడికి రెండు కొబ్బరికాయలు కొట్టాడు బుచ్చబ్బాయ్.

ఇంటర్వ్యూ వచ్చింది వెంటనే.

ఆ ఇంటర్వ్యూ కార్డును ముద్దు పెట్టుకున్నాడు. సోడాబుడ్డి కళ్ళద్దాలను మూడు సార్లు సర్దుకొని ఇంటర్వ్యూ కోసం పుస్తకాలు తెగ చదివాడు.

*　　　*　　　*

ఇంటర్వ్యూ జరిగింది.

అంతా సీక్రెట్.

ఆ సర్కస్ కంపెనీలో అనుకోకుండా ఓ పులి చనిపోయిందట. దాని స్థానే ఆ వేషంలో బుచ్చబ్బాయ్ ను అపాయింట్ చేశారు. విషయం బయటకు పొక్కకూడదన్నారు. తెలిస్తే ఉద్యోగం ఊడుతుంది.

అందుకే కిమ్మనకుండా ఒప్పుకున్నాడు బుచ్చబ్బాయ్.

వెంటనే వెళ్ళి డ్యూటీలో జాయిన్ అయ్యాడు.

తొలిసారిగా పులివేషంలో అచ్చం పులిలా బోనెక్కాడు బుచ్చబ్బాయ్

బుచ్చబ్బాయ్ గెటప్ ను ఓ సారి ఫైనల్ చెక్ అప్ చేసిన సర్కస్ కంపెనీ మేనేజర్ - వేషం వేసినా వదిలిపెట్టని సోడాబుడ్డి కళ్ళద్దాలను లాగేసుకున్నాడు.

కొంచెం మసకమసగ్గావున్నా, కనిపిస్తూనే వుంది. "పూర్తిగా కనిపించకున్నా బావుణ్ణు" అని ఓ క్షణం వాపోయాడు బుచ్చబ్బాయ్

అయినా ఆ మొర ఏ దేవుడూ ఆలకించలేదు.

కళ్ళు మరింత వెడల్పు చేసి, ఆశగా చూశాడు. ఎదురుగా వున్న బోనులో సింహం కనిపించింది గుండె ఓ క్షణం ఆగి, మళ్ళీ స్పందించసాగింది. సింహం కన్నార్పకుండా బుచ్చబ్బాయ్ నే చూస్తూ వుంది.

మిగిలిన పులుల విషయం తరువాత, ముందీ సింహం వదిలేలాలేదు.

బుచ్చి గుండె లయ తప్పింది.

గ్రామ సింహం అంటేనే భయం - మరిది సింహం- ఆశ్చర్యం ఏమిటంటే. ఆ సింహం బుచ్చబ్బాయినే తదేకంగా చూడసాగింది.

బుచ్చికి చెమట్లు పట్టాయ్. గజగజ వణకిపోసాగాడు.

బాగా గమనించాడు. సింహం బుచ్చి బోను పక్క అరలోనే వుంది.

ఇనుప కడీల తలుపే అడ్డం.

బుచ్చబ్బాయ్ రక్తం నాళాల్లో ఎదురు తిరిగి ప్రవహించసాగింది.

ఇక లాభంలేదు. ప్రాణాలు పోయేలా వున్నాయ్ - ఇక తలుపు తెరుచుకొని పారిపోవడమే శరణ్యం.

బుచ్చి కళ్ళల్లో కన్నీళ్ళు.

అప్పుడా సింహం కదిలి, యిలా మాటాడింది. "భయపడకు. ఇద్దరం ఉద్యోగస్తులమే. నువ్వు బి.ఏ; నేను ఎమ్.ఏ. అంతే"

[ఒక జోక్ ఆధారంగా] ★




ఉచితము! ఉచితము!

తెల్ల మచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

వివరాలు

BHARAT AYURVEDASHRAM (M)
Post Katri Sarai (Gaya)

డా॥ పి.వి.కె.రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ - వైద్యాచార్య, హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగముచిన్నదగుట, శీఘ్రస్కలనము-శుక్లనష్టము. సుఖ రోగములకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా కూడా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700